RK అగ్ని న్యూస్
The Power Of Truth
9441533080 - 8309890844
జూన్ : 07 శనివారం సంపుటి : 29 సంచిక : 129


2లో

ధ్వజస్థంభ ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

# మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు
- జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్




అగ్ని న్యూస్,ఒంగోలు (జూన్ 6): ప్రమాదాల నివారణే లక్ష్యంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహిస్తున్నామని అందులో పట్టుబడితే కఠిన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ ఏ.ఆర్ దామోదర్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై గట్టి చర్యలు తీసుకుంటున్నారు. అన్ని పోలీసు స్టేషన్ ల పరిధిలో బ్రీతింగ్ ఎనలైజర్‌తో పరీక్షలు చేసి డ్రంకన్ డ్రైవింగ్ కేసులు నమోదు చేస్తున్నారు. గిద్దలూరు టౌన్ పోలీస్ పరిధిలో గిద్దలూరు సీఐ సురేష్, సిబ్బంది కలిసి డ్రంక్ అండ్ డ్రైవింగ్ తనిఖీలు చేస్తుండగా పలువురిని పట్టుకోవటం జరిగింది. డ్రంకన్ డ్రైవింగ్ తనిఖీల్లో పట్టుబడ్డ ఐదుగురిని గిద్దలూరు అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ కోర్టు వారి ముందు హాజరు పరచగా, గురువారం జడ్జి కె. భరత్ చంద్ర ఒకరికి మూడు రోజులు, మరొకరికి ఐదు రోజులు జైలు శిక్ష, ఇద్దరికీ 10,000 రూపాయలు జరిమానా, ఒకరికి 10,000 రూపాయలు జరిమానా, ఆరు నెలల వరకు ఎలాంటి వాహనాలు పడకుండా లైసెన్స్ ను డిస్ క్వాలిఫై చేస్తూ తీర్పు ఇచ్చారు. మద్యం మత్తులో వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాలకు గురైతే తీవ్రముగా గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం లాంటివి జరిగి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని, మీ మీద ఆధారపడే కుటుంబ సభ్యులు రోడ్డున పడే పరిస్థితి 2లో

### శాంతియుత వాతావరణంలో
## బక్రీద్ నిర్వహించుకోవాలి



- జంతు వధ నిషేధ చట్టం అమలు లో ఉంది
- డిఆర్ఓ చిన ఓబులేసు

అగ్ని న్యూస్,ఒంగోలు (జూన్ 6): పవిత్ర బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరిగేలా అన్నీ చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్ లోని తన చాంబర్ లో అధికారులతో సమావేశమై బక్రీద్ పర్వదినం సందర్భంగా 2లో

## డీఎస్సీ పరీక్షల్లో ఎలాంటి అవకతవకలకు తావివ్వం



- మెగా డీఎస్సీ పరీక్షలు ప్రారంభం
- పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్

అగ్ని న్యూస్,ఒంగోలు (జూన్ 6): జిల్లా లో మెగా డిఎస్‌సి పరీక్షలను ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బంధీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా,అధికారులను ఆదేశించారు. రాష్ట్ర వ్యాప్తంగా శుక్రవారం నుంచీ డిఎస్‌సి పరీక్షలు ప్రారంభమైన నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఒంగోలులో మెగా డిఎస్సీ పరీక్ష జరుగుతున్న బ్రిలియంట్ కంప్యూటర్ ఎడ్యుకేషన్ పరీక్ష కేంద్రాన్ని శుక్రవారం పరిశీలించారు. కేంద్రంలో పరీక్ష జరుగుతున్న తీరుతెన్నులను ఆమె పరిశీలించారు. అభ్యర్థులకు అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, బందోబస్తును పరిశీలించారు. అభ్యర్థులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను కల్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ, జిల్లాలో మెగా డిఎస్సీ పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా అన్నీ ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. జిల్లాలోని 8 కేంద్రాల్లో మెగా డిఎస్సీ నిర్వహిస్తున్నామన్నారు. ప్రతిరోజూ ఉదయం, మధ్యాహ్నం రెండు విడతలుగా పరీక్ష జరుగుతుందన్నారు.ప్రతి పరీక్షా కేంద్రానికి ఒక డిపార్ట్ మెంటల్ అధికారిని నియమించడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ వెంట అర్బన్ తాహసీల్దార్ మధుసూదన్ రావు,ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## ధ్వజస్థంభ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ముత్తుముల

మొదటి పేజీ తరువాయి ....

అగ్ని న్యూస్,గిద్దలూరు (జూన్ 6):గిద్దలూరు మండలం తిమ్మాపురం గ్రామంలో శ్రీ శ్రీ పర్వతవర్ధిని సమేత శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ జీర్ణోద్ధరణ, విగ్రహ గణపతి, సుబ్రహ్మణ్య, వీరాంజనేయ,నాగదేవత, నవగ్రహ, నందీశ్వర శిఖర కలశ ధ్వజ ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమంలో గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు మేళతాళాలతో పూలమాల శాలువాలతో ఘనంగా ఆహ్వానించారు. ఆలయ పూజారి నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదములు,ఆశీర్వచనములు పొందారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పసుపుల మల్లీశ్వరయ్య, కంభం జడ్పిటిసి సభ్యులుకొత్తపల్లి శ్రీనివాసులు, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ గోడి ఓబుల్ రెడ్డి, అంబవరం శ్రీనివాసరెడ్డి, నిమ్మకాయల శేఖర్, తిమ్మాపురం స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు .

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

మొదటి పేజీ తరువాయి ....

వస్తుందన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్స్ రూల్స్ పాటించాలని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, మైనర్లు వాహనాలు నడపరాదని, అతివేగం, ట్రిపుల్ రైడింగ్, సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకూడదని జిల్లా ఎస్పీ అన్నారు.

## శాంతియుత వాతావరణంలో బక్రీద్ నిర్వహించుకోవాలి

మొదటి పేజీ తరువాయి ....

తీసుకోవాల్సిన చర్యలు, చేపట్టవలసిన వసతులపై సమీక్షించి తగు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ గోవధ నిషేధ చట్టం 1977 కచ్చితంగా అమలు చేయదంతో పాటు బక్రీద్ పర్వదినం సందర్భంగా జంతువుల అక్రమ రవాణా మరియు జంతు వధ నియంత్రణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా జంతువధ శాలల వద్ద ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలన్నారు. స్లాటర్ హౌస్ ల వద్ద శానిటేషన్, మంచినీటి సరఫరా చేయాలని, అలాగే అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్, రెవిన్యూ యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి ఒక్కరూ ఆచారాల వ్యవహారాలు సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకుని, బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలన్నారు ఈ సమావేశంలో ఒంగోలు కనిగిరి ఆర్డీఓలు లక్ష్మీ ప్రసన్న, కేశవర్ధన్ రెడ్డి, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి జి పార్థసారధి, డిటిసి సుశీల, పోలీసు, మునిసిపల్ కమీషనర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పంతులు
మెస్
ఆర్టిసి బస్టాండ్ దగ్గర, మార్కాపురం

## బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో నిర్వహించుటకు సహకరించాలి




అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్6):పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పి. సుబ్బారావు బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం పీస్ కమిటీ సభ్యులకు ప్రభుత్వం జారీ చేసిన నిబంధనలను పాటిస్తూ శాంతియుత వాతావరణంలో పండగ నిర్వహించుటకు సహకరించాలని సూచించారు.? ప్రజలందరూ సామరస్యంగా పండుగ జరుపుకోవాలని తెలియజేస్తూ, మార్కాపురం పట్టణ ప్రజలందరికీ బక్రీద్ శుభాకాంక్షలు తెలియజేశారు.



## ప్రతిభ అవార్డులకు ఇద్దరు విద్యార్థులు ఎంపిక

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్6): రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రతిష్టాత్మక ప్రతిభ అవార్డులకు ఇరువురు విద్యార్థులు ఎంపికయ్యారు. పట్టణంలోని రెయిన్బో పాఠశాలలో విద్యనభ్యసించి పదవ తరగతిపరీక్షలలో అత్యున్నత ప్రతిభ కనబరిచిన రామవత్ హిమశ్రీ భాయ్ తో పాటు మరొకరు పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు త్వరలో జిల్లా కేంద్రంలో జరగనున్న పురస్కార వేడుకలకు హాజరుకావాలని పాఠశాల యాజమాన్యానికి జిల్లా అధికారులు ఉత్తర్వులుజారీ చేసి ఉన్నారు. ఈ సందర్భంగా పురస్కారం పొందిన రెయిన్బో హైస్కూల్ లో విద్యను అభ్యసిస్తున్న ఇద్దరు విద్యార్థులకు షైనింగ్ స్టార్ కైవసం చేసుకున్నట్లుగా పాఠశాల కరెస్పాండంట్ దొంతా కిషోర్ గౌడ్ తెలిపారు. భవిష్యత్తులో అత్యున్నత స్థాయికి చేరాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.




అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

# ప్రతిభా పురస్కారానికి ఎంపికైన హాసిని



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్6): చైతన్య హై స్కూల్ కు చెందిన చేకూరి నాగ సాయి వెంకటహాసిని ప్రతిభా పురస్కారానికి ఎంపికయ్యారు. ఈ మేరకు పాఠశాలకు చెందిన యాజమాన్యం పురస్కారానికి ఎంపికైన హాసినిని అభినందించారు. భవిష్యత్తులో ప్రతి ఒక్క చిన్నారి హాసినిని ఆదర్శంగా తీసుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని పాఠశాల కరస్పాండెంట్ తంబుర లక్ష్మీశ్వరి కోరారు. పురస్కారానికి ఎంపికైన హాసినిని అభినందించారు. గతంలో సైతం చైతన్య హైస్కూల్ ద్వారా పలువురు పురస్కారాలు పొంది ఉన్నారని ప్రస్తుతం పాఠశాల టాపర్ గా హాసిని నిలిచిందని ప్రతి ఒక్కరు సక్రమంగా విద్యను అభ్యసిస్తే తప్పనిసరిగా ప్రభుత్వం ద్వారా పురస్కారాలు లభిస్తాయని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రతిభా పురస్కారాలలో తమ పాఠశాలకు చెందిన విద్యార్థిని పురస్కారం పొందడం అభినందనీయమన్నారు. 582 మార్కులతో హాసిని ప్రథమంగా నిలిచిందని భవిష్యత్తులో ప్రతి ఒక్కరు తనను ఆదర్శంగా తీసుకొని అత్యున్నత స్థాయికి ఎదగాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో జ్యోతి ప్రసాద్ లతో పాటు స్థానిక అధ్యాపకులు పాల్గొన్నారు.


# సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా బాణాల రామయ్య



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్6): శుక్రవారం నియోజకవర్గ సీపీఐ 4వ మహాసభ జరిగింది. నూతన సీపీఐ నియోజకవర్గ కార్యదర్శిగా బాణాల రామయ్య ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా దేవుండ్ల శ్రీనివాసులు, కెవి కృష్ణ గౌడ్, టిసిహెచ్ చెన్నయ్య, డి. మల్లికార్జున, పి. తిరుమలయ్య, జి. గురునాథం, ఎం. తిరుపతయ్య, ఎం. సాంబశివరావు, కె. అచ్చయ్య, ఎం. విశ్వరూపాచారి, ఆహ్వానితుగా గుంటూరు శ్రీను ఎన్నికయ్యారు.

## పలు తీర్మానాలు ఆమోదం

పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టుకు 2వేల కోట్లు సర్దుబాటు చేసి, యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలి. టీ5 కాలువను యర్రగొండపాలెం మండలం వీరాయిపాలెం నుండి పుల్లలచెరువు చిన్న ఖండలేరు వరకు పొడిగించాలి. మార్కాపురం కేంద్రంగా జిల్లాను ప్రకటించాలి. యర్రగొండపాలెం ప్రాంతంలో విస్తారంగా పండ్లతోటలు ఉన్నందున యర్రగొండపాలెంలో జ్యూస్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలి. త్రిపురాంతకం చెరువును రిజర్వాయర్గా మార్చి సాగర్ జలాల నింపి పశ్చిమ ప్రాంత గ్రామాల దాహార్తిని తీర్చాలి. ముటుకుల సమ్మర్ స్టోరేజ్ని ప్రక్షాళన చేసి పుల్లలచెరువు మండలంలోని 44 గ్రామాల దాహార్తిని తీర్చాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది.




# మాకు న్యాయం చేయండి ... వేడుకుంటున్న పంచాయతీ కార్మికులు

అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్6): రాత్రి అనకా రేయి అనక నిత్యం పట్టణంలోని వ్యర్థాలను వేకు జాము నుండే తొలగిస్తున్నామని కానీ తమ జీవితాలలో మాత్రం వెలుగు లేదంటూ పంచాయతీ కార్మికులు రొడ్డెక్కారు. 13 నెలలుగా తమకు వేతనాలు అందడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేస్తూ శుక్రవారం పనులు నిలిపివేశారు. కేవలం ఒక్క రోజులోనే పట్టణ ప్రధాన రహదారిలో వ్యర్థాలు నిలిచి వాహనదారులకు బస్సులకు అంతరాయం కలిగింది. మండలంలో ముఖ్యంగా మేజర్ పంచాయతీలు పదుల సంఖ్యలో పంచాయతీ కార్మికులు ఉన్నారు. కాని వారికి వేతనాలు మాత్రం సంవత్సరానికి ఒకసారి అది కూడా పండగలకు పబ్బాలకు సంబంధిత అధికారులు అందజేస్తున్నారు. గతంలో గత పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి ఆరు నెలలకు ఒక మారు వేతనాలు అందజేస్తుండేవారు కానీ గడిచిన 13 నెలలుగా తమకు వేతనాలు అందకపోవడంతో అసలు వస్తాయా రావా అన్న ఆలోచనతో వారు పనులను నిలిపివేశారు. కేవలం ఒక్క రోజులోనే పనులను నిలిపివేయడంతో వాహనాలు రాక ట్రాక్టర్లు పోక ప్రధాన రహదారి దుర్గంధ భూయిష్టంగా మారింది. ప్రతి ఒక్కరికి అధికారికంగా ప్రతినెల వేతనాలను అందజేస్తుంటారు కానీ రాత్రంతా రేయ్ అనగా పగలనకా బాధ్యతలను వేకువ జాము నుండి నాలుగు గంటల నుండి బాధ్యతలు నిర్వహిస్తున్న తమపై ఎందుకు ప్రభుత్వం చిన్న చూపు చూస్తుందో అర్థం కావడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు. కూలి పనులకు పోయిన తమకు వేతనాలు అందేవని కానీ వేతనాలు అందక సంబంధిత గృహాలలోని వ్యర్థాలను అట్టముక్కల నమ్ముకుని తమ కుటుంబాన్ని పోషించు కుంటున్నామంటూ వారు కన్నీటి పర్యంతమయ్యారు పంచాయతీ కార్మికులు అంటే ప్రతి ఒక్కరికి చిన్న చూపుగా ఉందని, కానీ నిత్యం తమ గృహాలలోని కుటుంబాలను వదిలి మరి తాము బాధ్యతలను నిర్వహిస్తున్నామని వారు తెలియజేస్తున్నారు. తాము ఏమి ప్రభుత్వం ద్వారా లబ్ధి పొందాలని ఆశించడం లేదని కానీ న్యాయబద్ధంగా ప్రతి నెల తమకు వేతనాలు అందజేస్తే తమ కుటుంబాలు సైతం బాగుపడతాయని అలా కాక సంవత్సరాల తరబడి వేతనాలు అందజేయకుంటే తమ కుటుంబాలు ఎలా ఉంటాయని వారు అంటున్నారు. ఒక్క నెల వేతనాలు అందుకుంటే ప్రతి ఒక్కరి ఇబ్బందులు పడతారని కానీ తాము 13 నెలలుగా వేతనాలు రాక పంచాయతీని నమ్ముకుని పంచాయతీలో బాధ్యత నిర్వహిస్తున్న తమను ఇబ్బందులకు గురి చేయటం భావ్యమేనా అంటూ వారు ప్రశ్నిస్తున్నారు. తమకు కుటుంబాలు ఉన్నాయని కానీ తమపై రాష్ట్ర ప్రభుత్వం తమని తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రతినెల సక్రమంగా త [illegible] చేశారు.

# ఘనంగా చంద్ర రాజేశ్వరరావు జయంతి వేడుకలు



అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్6): భారత కమ్యూనిస్ట్ పార్టీ ఉద్యమ నేత చంద్ర రాజేశ్వరరావు 111వ జయంతి వేడుకలు యర్రగొండపాలెం సీపీఐ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సభకు సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కమ్యునిస్టు పార్టీ కి 9 సార్లు జాతీయ కార్యదర్శి గా పని చేశారన్నారు. పది లక్షల ఎకరాలు పేద రైతులకు భూములు పెంచటానికి పోరాటాలు చేశారన్నారు. పేద ప్రజల సమస్యల కోసం అనేక పోరాటాలు చేశారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించాలని కోరారు. రాబోయే కాలంలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన కోరారు. ఈ సభలో సీపీఐ సీనియర్ నాయకులు టీసీహెచ్ చెన్నయ్య, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కెవి కృష్ణ గౌడ్, సీపీఐ మండల కార్యదర్శి మన్నె సాంబశివరావు, సహాయ కార్యదర్శులు నక్కా తిరుపతయ్య, వై వెంకట శివయ్య, ఏఐటీయూసీ నాయకులు యోగయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :
అగ్ని దిన పత్రికలో మీ ఇష్టమైన వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలపండి
కేవలం 499/- మాత్రమే only soft copy

## బక్రీద్ పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి




కొమరోలు ఎస్సై నాగరాజు

అగ్నిన్యూస్,కొమరోలు(జూన్6): ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను శాంతియుతంగా జరుపుకోవాలని కొమరోలు ఎస్సై జె. నాగరాజు తెలిపారు.ముస్లిం సోదరులు సోదర భావంతో అంకిత భావం కలిగి పండుగ నిర్వహించుకోవాలని, ఎక్కడ ఎలాంటి గొడవలకు ఘర్షణలకు తావు లేకుండా అల్లాహ్ మార్గాలను పాటిస్తూ శాంతి సహనం కలిగి పండుగ జరుపుకోవాలని సూచించారు. బక్రీదు పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.తమ పోలీస్ శాఖ తరపున తెలుపుతున్నామన్నారు.

## బక్రీద్ పండుగ శాంతియుతంగా జరుపుకోవాలి : సీఐ సురేష్



అగ్ని న్యూస్, గిద్దలూరు (జూన్ 6): గిద్దలూరు పట్టణ ప్రజలకు ముందుగా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు సీఐ సురేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులు అంకిత భావం కలిగి పండుగ నిర్వహించుకోవాలని, ఎక్కడ ఎలాంటిగొడవలకు ఘర్షణలకు తావు లేకుండా అల్లాహ్ మార్గాలను పాటిస్తూ శాంతి సహనం కలిగి పండుగ జరుపుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలు ఉల్లంఘించకుండా వాటిని అనుసరించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణకు ముస్లిం సోదరులు మండల ప్రజలు, తమకు సహకరించాలని ఆయన కోరారు.

ప్రపంచం ఇప్పుడు మీ చేతిలో :

## మధ్యాహ్న భోజనం పరిశుభ్రత ప్రమాణాలు తప్పనిసరి - యంపీడీఓ




అగ్నిన్యూస్,యర్రగొండపాలెం(జూన్6):మండలంలోని విద్యాశాఖ భవనం నందు జరిగిన వంట కార్మికుల శిక్షణా కార్యక్రమంలో ముఖ్య అతిధిగా హాజరైన యంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలల పై ప్రత్యేక శ్రద్ధతో చాలా చక్కని కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నారనీ వాటిలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ప్రధానమైనదనీ అన్నారు.మధ్యాహ్న భోజన తయారీ లో ఎటువంటి లోపాలు వుండరాదనీ , ఏమైనా సమస్యలు వుంటే పాఠశాలల పునః ప్రారంభం లోపు పరిష్కరించుకోవాలనీ సూచించారు. మధ్యాహ్న భోజన పథకం లో భాగంగా సమయ పాలనతో వంటలు వండి రుచికరంగా పోషక విలువలతో కూడిన భోజనం అందించాల్సిన బాధ్యత కార్యకర్తలదే నన్నారు. పరిశుభ్రత విషయంలో కానీ , వంట తయారీ విధానంలో కానీ , పదార్థాలు వేసే పరిమాణం లో కానీ , కూరగాయలు , తదితర అంశాలతో పాటు వంట కార్మికుల గైర్హాజరు విషయాలలో ఎటువంటి సర్దుబాటు వుండరాదనీ సక్రమంగా లేకపోతే శాఖాపరమైన చర్యలు తప్పవనీ హెచ్చరించారు.యంఇఓ1 శ్రీ ఆంజనేయులు మాట్లాడుతూ వంట కార్యకర్తలు అందరూ డ్రెస్ కోడ్ ధరించాలనీ ,పరిశుభ్రతా ప్రమాణాలు పాటించాలని ,విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.వంట తయారు చేసే టపుడు జరిగే చిన్న పొరపాట్లే పెద్ద ప్రమాదాలకు కారణమవుతాయనీ , ప్రభుత్వం వారిచ్చిన వంట పాత్రలు పరిశుభ్రంగా కడగటం , భద్రపరచటం వంటి కనీస బాధ్యత తో పనిచేయాలని , ఎటువంటి పొరపాట్లు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు.కోర్సు డైరెక్టర్ యంఇఓ 2 శ్రీ మల్లూ నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం వారు సూచించిన మెనూ ప్రకారం వంట ఏర్పాటు చేయాలనీ , వంట పదార్థాలలో కొరత లేకుండా అన్నీ దినుసులు చక్కగా ఉపయోగిస్తే మంచి రుచితో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందనీ విద్యార్థులు ఆసక్తిగా బడికి రావటానికి వంట వారు కూడా ఒక కారణమేనని తెలిపారు.అన్ని రోజులలో కూడా కూరగాయలు తెచ్చుకోవటం లేకపోతే కిచెన్ గార్డెన్ ల లో కూరగాయలు పండించటం ప్రధమ కర్తవ్యం గా భావించాలనీ , కూరగాయలు తరగక ముందే కడిగి శుభ్రం చేయాలనీ సూచించారు.ప్రతీ ఒక్కరూ యాప్రాన్ ధరించాలనీ పరిశుభ్రత గా వుండాలనీ ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించాలనీ పిలుపు నిచ్చారు.వంట కార్మికులకు కుకింగ్ మేళా నిర్వహించి వండిన పదార్థాలు ప్రదర్శించి , పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి తీవ్ర గాయాలు



అగ్నిన్యూస్,గిద్దలూరు(జూన్6): రాచర్ల మండలం రంగారెడ్డిపల్లి గ్రామం సమీపంలో అమరావతి ,అనంతపురం జాతీయ రహదారిపై రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొనగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. గాయపడ్డ వారిలో ఇద్దరు కనిగిరి చెందినవారు మరొకరు రాచర్ల మండలం రంగారెడ్డి పల్లికి చెందిన బొంత కార్తీక్ రెడ్డిగా పోలీసులు గుర్తించారు.



# మిరపలో వచ్చే తెగుళ్ళ, పురుగుల పై రైతులకు అవగాహన

అగ్నిన్యూస్,పెద్దరవీడు(జూన్6): మండలంలోని పెద్దరవీడు, దేవరాజుగట్టు గ్రామాలలో కేంద్ర ప్రభుత్వం వారి నిర్వహిస్తున్న వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా ఫ్రీ ఖరీస్ పంటలపై అవగాహన కార్యక్రమం కె.వి.కె డే నోడల్ ఆఫీసర్ కె. సంధ్యరాణి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాలంలో జిల్లా నోడల్ ఆఫీసర్, ప్రోగ్రామ్ కోఅరినేటర్, కెవికె, డా.జి.రమేష్ మాట్లడుతూ రైతులు విధిగా విత్తన మిరప, కంది, పెసర మొదలైన పంటలలో శుద్ధి చేసుకుంటే పంటలో వచ్చే పురుగులు, తెగుళ్ళు చాల వరకు నివారించవచ్చు అన్నారు. రైతు విత్తనాలు తీసుకోనేటపు మంచి రకాలను ఎన్నుకుంటే మంచి దిగుబడి వస్తుందని కొన్ని తెగుళ్ళ నుండి కూడ కాపడుకోవచ్చు అన్నారు. భూమిలో లోపాలు, సారవంత తెలుసుకోకుండా పంట వేయడం వలన పంట దిగుబడి తగ్గి భూమి సారవతం కొల్పుతుంది.రైతు పంటలు వేసే ముందు శాస్త్రవేత్తలను సంప్రదించి పంటలు వేసుకోవాలన్నారు.కొత్తగా వచ్చి డ్రోన్ టెక్నాలజీని వినియోగించు కోవాలన్నారు. డ్రోన్  ఏవిధంగా ఉపయోగించుకోవాలో ప్రయోగాత్మకంగా చూపించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డా. బి. ప్రకాష్ ప్రధాన శాస్త్రవేత్త కోళ్ళ పరిశోధన స్థానం, హైద్రాబాద్ వారు మాట్లుడుతూ కోళ్ళలో రకాలు, వాటి పోషకవిలువాలు, కోళ్ళలో వచ్చే వ్యాదులు నివా రణ మార్గాల గురించి తెలిపారు. అలాగే కొన్ని రకాల కోళ్ళు పెంచడం వలన రైతు మహిళ్ళలు ఆదాయవనరులు పెంచుకోవచ్చు అన్నారు.మండలం ఉద్యాన అధికరి ఆదిరెడ్డి మాట్లడుతూ కురగాయలు మిరప వేసే రైతులు మంచి విత్తనాలు ఎంచుకోవాలనీ అన్నారు. మిరపలో తగుళ్ళు సోకిన మొదటి దశలో రైతులు గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. పంట మొదట దశలో వేపనూనే పిచికారీ చేయాలి.ఉద్యాన (కురగాయలు, పండ్ల తోటలో) పంటలకు భారత, రాష్ట్ర ప్రభుత్వాలు ఇ చ్చే సబ్సిడి పథకాల గురించి తెలిపారు.నోడల్డే ఆఫీసర్ కె. సంధ్యరాణి భారత ప్రభుత్వ వారి పథకాలైన పియం కిసాన్, ప్రధానమంత్రి ఫసలీ మయోజన, ప్రధాన మంత్రి కిసాన్ మాన్-ధన్ యోజన, వ్యవసాయ మౌలికసదు పాయాల నిధి, నమో డ్రాన్ దీది, ప్రధాన మంత్రి సించాయి యోజన మొదలైన పథకాల గురించి రైతులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆర్బికే, సిబ్బంది, జిల్లా అనుబంధ శాఖ అధికారులు, రైతులు, రైతు మహిళలు పాల్గొన్నారు.




# బక్రీద్ సందర్భంగా జంతు వధ చేస్తే కఠిన చర్యలు

- శాంతి యుతంగా పండుగ నిర్వహించు కోవాలి
- తహసీల్దార్ కె.చిరంజీవి

అగ్నిన్యూస్,మార్కాపురం(జూన్6):  మండల ప్రజలందరికీ  తహసీల్దార్ కె.చిరంజీవి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. మండల పరిధిలో ఎవరైనా బక్రీద్ పండుగ సందర్భంగా ఆవులు, దూడలు, ఒంటెలను వధిస్తే జంతు సంరక్షణ చట్టం, 1960  ప్రకారం కఠినమైన చర్యలు తీసు కోవడం జరుగుతుందని హెచ్చరించారు. జంతు సంరక్షణ, గోవధ నిషేధ చట్టాల ప్రకారం రాష్ట్రంలో ఈ జంతువుల వధపై నిషేధం ఉందని గురువారం ఓ ప్రకటనలో ఆయన తెలిపారు. ఈ చట్టాలను గౌరవించి వీటిని వధించరాదని కోరారు. క్షేత్రస్థాయిలో రెవిన్యూ సిబ్బందికి ఈ పాటికే ఆదేశాలు చేయడం జరిగిందని కావున అందరూ బక్రీద్ పండుగను ఎలాంటి జంతు వధ లేకుండా మంచి వాతావరణంలో జరుపుకోవాలని మార్కాపురం తహసీల్దార్ కె.చిరంజీవి ఒక ప్రకటనలో తెలిపారు.



స్థాపితం : 2001
శ్రీ విద్య కోచింగ్ సెంటర్
బ్రాంచ్ -1: ఆంజనేయ స్వామి గుడి ప్రక్కన
బ్రాంచ్ -2 : ఐడియల్ కాలేజి బజార్, మార్కాపురం
నవోదయ కోచింగ్
6 వ తరగతి ప్రవేశం కొరకు శిక్షణ ఇవ్వబడును
ఆన్‌లైన్ అప్లికేషన్ రిజిస్ట్రేషన్ చివరి తేది : 29 జులై 2025
పరీక్ష తేది : 13 డిసెంబర్ 2025
క్లాసులు ప్రారంభం
అడ్మిషన్లు జరుగుచున్నవి
హాస్టల్ వసతి కలదు
DIRECTOR : Ch.Sreedhar, M.A.,B.Ed
Cell : 94407 07022




# శాంతియుత వాతావరణంలో బక్రీద్ జరుపుకోవాలి

**– ఎస్ఐ పి.అనిల్ కుమార్**

అగ్ని న్యూస్,పెద్దారవీడు(జూన్ 6): బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పెద్దారవీడు ఎస్ఐపి.అనిల్ కుమార్ సూచించారు. శుక్రవారం పెద్దారవీడు మండల పరిధిలోని ముస్లిం మత పెద్దల మరియు స్థానికుల తో స్థానిక పోలీస్ స్టేషన్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ శనివారం బక్రీద్‌పండుగను ఎలాంటి వివాదాలకు తావులేకుండా మసీదులు, ఈద్గాల వద్ద ఆహ్లాదకరమైన వాతావరణంలో జరుపుకోవాలని, అలాగే ఎవరు కూడా గోవుల్ని వధించటం చేయకూడదని సూచించారు. గ్రామ స్థాయిలో ఏమైనా సమస్యలుంటే పోలీసుల దృష్టికి తీసుకురా వాలని కోరారు. ప్రజల శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.



# ఫోటో న్యూస్

"పంచాయతీ కార్మికులు విధులకు హాజరు కాకపోవడంతో ప్రధాన రహదారుల్లో పడకేసిన పారిశుధ్యం

అగ్ని న్యూస్, యర్రగొండపాలెం










RK అగ్నిన్యూస్ The Power Of Truth
7 శనివారం , జూన్ 2025

## తక్కువ పెట్టుబడి.
## ఎక్కువ భూమి..
## అత్యధిక ఆదాయం...

మన మార్కాపురం వాసులచే ప్రారంభించబడిన
మొట్ట మొదటి రెడ్ శాండిల్ వెంచర్స్ కంపెనీ

V GROW
DEVELOPERS

# సిరి క్షేత్రం

ఎర్ర చందనం వ్యవసాయ భూములు

60 ఎకరాల విస్తీర్ణంలో

కేవలం 746/- కే గజం



## సిరి క్షేత్రం
లో పెట్టుబడి తో..
## మీ పిల్లల భవిష్యత్తు కు
## బంగారు బాటలు వేయండి



మరింత సమాచారం కొరకు సంప్రదించండి

**+91 9111 822 822**

**కంపెనీ డైరెక్టర్స్**
మేడం సత్యనారాయణ
దొంతిరెడ్డి వెంకటరెడ్డి
జవ్వాజి సాయికృష్ణ

Printed, Published & Owned by K.V.RAMANA RAO, APTEL 0548/01/1997 SV Printers - Markapur.(K.Rama Krishna- 9441533080/ 8309890844)